క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారెడ్డి మామ భీంరెడ్డి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి మంగళవారం భీంరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిషన్‌రావ్, సుభాష్, మాజీ ఎంపీపీ నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేయాలి

నారాయణపేట టౌన్: నారాయణపేట చేనేత సొసైటీలో అవినీతిపై విచారణ జరిపించాలని సీపీఐ మాస్‌లైన్ నాయకులు నారాయణ, కాలేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని చేనేత భవన్ జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా చేసి ధీమాగా జీవించండి



నారాయణపేట రూరల్: జీవిత బీమా చేసి జీవితాంతం ధీమాగా జీవించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సివిల్ లైన్ బ్యాంక్ ఆధ్వర్యంలో తిరుమలాపూర్ గ్రామంలో ఆయా బ్యాంకు మేనేజర్లు డేవిడ్, నాగేందర్‌ల అధ్యక్షతన వేర్వేరుగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, బ్యాంకుల పనితీరు గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం నీలి నారాయణ, సీసీ శ్రీను, ఐపీఓ నర్సింగరావు, కార్యదర్శి నారాయణనాయక్, కౌన్సిలర్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

చెస్‌బోర్డుల పంపిణీ



నారాయణపేట రూరల్: మండలంలోని ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్ పాఠశాలలకు ఉచితంగా చెస్‌బోర్డులు పంపిణీ చేశారు. స్థానిక కోటకొండ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు 360 చెస్‌బోర్డులను ఎంఈఓ బాలాజీ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు సునీత, దత్తురావు, ఏఎంఓ విద్యాసాగర్, మహిపాల్‌రెడ్డి, రఘువీర్, రాజేష్, నర్సింహులు, శంకర్ పాల్గొన్నారు.

పెదిరిపాడ్‌లో ఆరోగ్య వాహిని సేవలు

మద్దూరు: మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో ఎపిక్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్య వాహిని మొబైల్ క్లినిక్ సేవలను సంస్థ జిల్లా జనరల్ మేనేజర్ నర్సింహులు మంగళవారం ప్రారంభించారు. మారుమూల గ్రామాలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో చల్లా సురేష్, సాయిప్రతాప్‌లు కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో 35 మంది రోగులను డాక్టర్ శ్రీనివాస్ పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు వేయాలని పాదయాత్ర

మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు మంగళవారం గ్రామం నుంచి పాదయాత్ర చేసి మంత్రి వాకిటి శ్రీహరికి, మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నప్పటికీ గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం లేదన్నారు. అధికారులకు, పాలకులకు ఎన్ని సార్లు చెప్పినా బీటీ రోడ్డు మంజూరు చేయలేదన్నారు. కార్యక్రమంలో భగవంతు, అజయ్, హృదయ్, కోపి తదితరులు పాల్గొన్నారు.

14 డీజేలు సీజ్

మక్తల్: మక్తల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన గణేశ్ నిమజ్జనంలో డీజేలను నిషేధించాలని ఆదేశించినా నిబంధనలు పాటించని 14 డీజేలను సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి మంగళవారం తెలిపారు. శాంతి సమావేశంలో ఆర్డీఓ ఇచ్చిన ఆర్డర్‌ను లెక్క చేయకుండా ఉత్సవ కమిటీ వారు డీజేలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారం దిశగా..

- పల్లెల్లో కొనసాగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన
- భూ భారతిలో దరఖాస్తులు 618
- అత్యధికంగా మిస్సింగ్ సర్వే నంబర్‌పై



గడిమున్కన్‌పల్లిలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

దామరగిద్ద: రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారు. ఏళ్లుగా వివిధ సమస్యలతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నారు. గ్రామాల్లో పర్యటించి దరఖాస్తులదారుల నుంచి సమస్య తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

618 దరఖాస్తులు..

మండలంలోని 27 గ్రామాల పరిధిలో 618 దరఖాస్తులు అందినట్లు అధికారులు చెబుతున్నారు. భూ సమస్యల్లో ప్రధానంగా సర్వే నంబర్ మిస్సింగ్ కేసులు అధికంగా ఉండగా డిజిటల్ సైన్ పెండింగ్, ల్యాండ్ నేచర్ అలగేషన్(అసైండ్‌పట్టా లేదా పట్టా) మ్యుటేషన్, ప్రొహిబిటేడ్ ల్యాండ్, వంటి సమస్యల పరిస్కారానికి దరఖాస్తులు రాగా వాటి పరిష్కారం



లోకూర్తిలో దరఖాస్తు దారుడి భూమిని పరిశీలిస్తున్న అధికారులు

చేసేందుకు పరిశీలన సాగుతుంది.

నోటీసులు జారీ

భూభారతిలో రైతులు దరఖాస్తులు చేసుకోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు రైతులకు, గ్రామ పంచాయతీకి నోటీసులు జారీ చేశారు.

అనంతరం ఆయా దరఖాస్తు దారుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫైల్స్ సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నారు. మండలంలోని ఉడ్మల్‌గిద్ద, కాన్‌కుర్తి గ్రామాల్లో అసైండ్ ల్యాండ్ రైతుల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుంది. ల్యాండ్ వ్యాల్యూ లేదా సమస్య పరిధిని బట్టి తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా రెవెన్యూ కలెక్టర్ స్థాయిలో పరిష్కారం అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

వెరిఫికేషన్ కొనసాగుతుంది



మండలంలోని 27 రెవెన్యూ గ్రామాల పరిధిలో 618 దరఖాస్తులు భూ భారతిలో నమోదు చేశాం. సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి నివేదికను సిద్ధం చేసి సరైన ధ్రువపత్రాలతో ఉన్నతాధికారులకు అందజేస్తున్నాం. అసైండ్ ల్యాండ్ సమస్యల కారణంగా కాన్‌కుర్తి, ఉడ్మల్‌గిద్ద గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుంది. దరఖాస్తుల పరిశీలన చేపట్టిన సమస్యల పరిస్కారం కోసం కృషిచేస్తాం.

– తిరుపతయ్య, తహసీల్దార్, దామరగిద్ద

లక్ష్యాలను సాధించే దిశగా బోధించాలి

దామరగిద్ద: విద్యార్థులు లక్ష్యాలను చేరుకునేలా విద్యా బోధన ఉండాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మంగళవారం మండలంలోని క్యాతన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కృష్ణారెడ్డి సమక్షంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డిజిటల్ బోధనపై పొందిన శిక్షణ అంశాలను విధిగా అమలు చేయాలన్నారు. కృత్యాధార బోధన చేపట్టి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చాలని సూచించారు. ఎల్ఎఫ్ఎన్‌లోని కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. స్వచ్ఛతపై రేటింగ్ సాధించేలా పాఠశాల పరిసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్



మాట్లాడుతున్న అధికారులు

ఎంలు సురేష్ సత్యనారాయణ, ఆర్పీలు నరేష్, ఉషేనప్ప, సీఆర్పీలు రాములు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మద్దూరు: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి బాలకిష్టప్ప తెలిపారు. శరీర దారుఢ్యంతో పాటు, విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించుకోవడానికి ఎంతో దోహద పడుతాయని గుర్తుచేశారు. మండలంలోని నందిపాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం 69వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో భాగంగా మండల స్థాయి అండర్-14, -17 విభాగాల్లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని 6 ఉన్నత పాఠశాలల నుంచి 24 టీంలు పాల్గొనగా, అందులో అండర్-17 బాలుర విభాగంలో మద్దూరు బాలుర ఉన్నత పాఠశాల విజేత, పెదిరిపాడ్ పాఠశాల విద్యార్థులు రన్నరప్‌గా నిలిచారు. అండర్-17 బాలికల విభాగంలో నందిపాడ్ పాఠశాల విద్యార్థులు విజేతగా, మద్దూరు గురుకుల పాఠశాల విద్యార్థులు రన్నరప్‌గా నిలిచారు. వీరు జిల్లా స్థాయిలో పాల్గొంటారని పీఈటీ వెంటకప్ప తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రాంరెడ్డి, పీఈటీలు కృష్ణవేణి, మమత, సత్యం, ఉపాధ్యాయులు సుదర్శన్, రామాంజనేయులు, షాన్‌ముశ్రీ, పాల్గొన్నారు.

నానో యూరియా ఉపయోగంపై అవగాహన

మాగనూర్: నానో యూరియా ఉపయోగంపై మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో నానో యూరియా గురించి రైతులకు వివరించారు. నానో టెక్నాలజీ అనేది సైన్స్, ఇంజినీరింగ్ కలబోత అన్నారు. పరిమాణం మారదు కాని ఉపరిత వైశాల్యం పెరుగుతుందన్నారు. ఎక్కువ ఉపరితల వైశాల్యం అంటే ఆకు ఉపరితలంపై ఎక్కువ చర్య అని, దీనివల్ల ఎక్కువ పీల్చుకోవడం (శోషణ) జరుగుతుందన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ సాంప్రదాయ ఎరువుల స్థానాన్ని భర్తీ చేస్తుందన్నారు. దీంతో మెరుగైన పంట ఉత్పాదకత లభిస్తుందన్నారు. నానో యూరియాను రెండు సార్లు పై పాటుగా పిచికారీ చేయాలన్నారు. ఒక ఎకరానికి అర లీటరు సరిపోతుందని, సాంప్రదాయ యూరియాతో పోల్చినా నానో యూరియా



కొత్తపల్లిలో నానో యూరియాపై అవగాహన కల్పిస్తున్న ఏఓ సుదర్శన్‌గౌడ్

చాలా సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ అని రైతులకు తెలిపారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ సుదర్శన్‌గౌడ్, ఏఈఓ అపర్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు వడ్వాట్ విద్యార్థులు

మాగనూర్: తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఆగస్టు 29న జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని మక్తల్‌లో నిర్వహించిన 5కిలో మీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలలో మాగనూర్ మండలం వడ్వాట్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. మంగళవారం ఆయనతో పాటు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం గురురాజారావు, బి.గోపాలం, పీడీ రేణుక, ఉపాధ్యాయులు పురుషోత్తం, అమ్మన్న, బీమ్‌రెడ్డి, బాలప్ప, రామ్‌గోపాల్, శ్రీనివాసురావు, గోపాల్, రవీందర్, నరేందర్ పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

మక్తల్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పట్టణంలో మంగళవారం సోంబాయ్ స్ట్రీట్ నుంచి రహిమానీయా కాలనీలతో పాటు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు శోభాయాత్ర నిర్వహించారు.డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ రాంలాల్, మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ రహిమాన్, అన్వార్ హుస్సేన్, రహింపటేల్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థిక సాయం

ఊట్కూరు: ఊట్కూరు గ్రామానికి చెందిన సుతారి శ్రీనివాస్ అనారోగ్యానికి గురికావడంతో మంగళవారం పదో తరగతి స్నేహితులు రూ.21,800 ఆర్థిక సాయం అందించారు. ఊట్కూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90లో 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మిత్రబృందం కృష్ణయ్యగౌడ్, కనకప్ప, హనుమంత్‌రెడ్డి, శాంత్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరమే



కోస్గి రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అవసరమే అని ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. అండర్-14 బాలికలు విభాగంలో ప్రథమ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బాలురు విభాగంలో సర్జఖాన్‌పేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. అండర్-17 బాలికల, బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సర్జఖాన్‌పేట్ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు నరసింహ, రాజు, రాధిక, పుష్పలత, మల్లేష్ ఉన్నారు.

సంతను మార్చాలని వ్యాపారస్తుల ఆందోళన



నర్వ: మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న వారాంతపు సంతను రహదారిపైనే ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల వ్యాపారస్తులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారం కిందట గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంతను రహదారిపై నిర్వహించరాదని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కూరగాయలు, పండ్లు, ఇతర వ్యాపారస్తులకు సూచనలు చేయగా, వారు వ్యాపారం నడవడం లేదని మంగళవారం రహదారిపైనే ఏర్పాటు చేయబోయారు. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసులు వారిని తొలగించే క్రమంలో కొద్ది సేపు ఆందోళన చేశారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు కలుగజేసుకొని వ్యాపారస్తులను అక్కడి నుంచి తొలగించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

బాలిక సాధికారతకు కృషి చేద్దాం

కోస్గి రూరల్: బాలిక సాధికారతకు కృషి చేద్దామని జిల్లా సాధికారత కేంద్రం ప్రతినిధులు అనిత, నరసింహులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులు, మహిళా చట్టాలు, బాల్యవివాహాలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత రంగాలలో ఉద్యోగాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పీఎస్‌రెడ్డి, రఘు, పరశరాములు, జ్ఞానేశ్వర్, మయూరి, ఆసియాబేగం, ఫరిదా పాల్గొన్నారు.



యూరియా కోసం రైతుల బారులు



కొత్తపల్లిలో యూరియా కోసం ఎగబడిన రైతులు

దామరగిద్ద: మండలంలోని ఫర్టిలైజర్ దుఖాణాల్లో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హాకా కేంద్రంలో యూరియా పంపిణీ చేపట్టగా తెల్లవారుజాము నుంచి రైతులు బారులు తీరారు. వ్యవసాయ అధికారి మణిచందర్ సమక్షంలో టోకెన్లు అందజేసి రైతులకు యూరియా సరఫరా చేశారు. యూరియా సరఫరా కొనసాగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

కొత్తపల్లి: మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు. మండల కేంద్రంలో రెండు హాకా ఎరువుల దుకాణాలు ఉండగా మంగళవారం రెండు లారీల్లో 600 బ్యాగుల యూరియా వచ్చింది. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా రైతులు రావడంతో



దామరగిద్దలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

ఎరువుల దుకాణాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకింది. ఈ క్రమంలో మద్దూరు పోలీసుల బందోబస్త్ మధ్యలో మండల వ్యవసాయ అధికారి రమేష్, మండల విస్తరణ అధికారులతో రైతులకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు.

న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలి



కోస్గి కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోస్గి రూరల్: న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేపట్టాలని మంగళవారం కోస్గి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె ఓం ప్రకాష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు అడ్వకేట్ సురేష్ బాబుపై సోమవారం రోజు రౌడీషీటర్ జరిపిన క్రూరత్వాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదిపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ గౌరవాన్ని, కోర్టు అధికారం పట్ల దారుణమైన సవాల్‌గా భావిస్తున్నామన్నారు. వరుసదాడులు జరుగుతున్న నేపథ్యంలో నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగం, సంతోష్, తాజ్‌ఖాన్, రాజురెడ్డి, మురళి, మల్లేష్, భీమేష్ ఉన్నారు.

కాట్రేవ్‌పల్లి పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

మక్తల్: మండలంలోని కాట్రేవ్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్‌ను గ్రామానికి చెందిన వివేకానంద ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు రూ.70 వేల విలువైన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఖర్చు చేయడం పట్ల పలువురు వివేకానంద సభ్యులను అభినందించారు. అనంతరం వివేకానంద అధ్యక్షుడు వెంకటేష్‌ను శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎచ్ఎం నర్సిరెడ్డి, వివేకానంద యూత్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి రాము, శ్రీనివాస్‌గౌడ్, కుర్వ వెంకటేష్, శివలింగం, రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



డీజిల్ దొంగల హల్‌చల్



కోస్గి: పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం రాత్రి రెండు టిప్పర్ల నుంచి డీజిల్ దొంగతనం చేసిన ఘటన పట్టణంలో హల్‌చల్ చేశారు. బాధితుల వివరాల ప్రకారం.. పట్టణంలోని కె వెంకటయ్యకు చెందిన 2 టిప్పర్లను ఎప్పటిలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం రాత్రి నిలిపాడు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా డీజిల్ దొంగిలించినట్లు గుర్తించాడు. సుమారు 300 లీటర్ల డీజిల్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డీజిల్ దొంగతనాలు పునరావృతం కావడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

తెలంగాణ ప్రజల అక్షరజ్యోతి కాళోజీ



జాజాపూర్‌లో కాళోజీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కోస్గి బాలుర ఉన్నత పాఠశాలలో డీఈఓ గోవిందురాజులు

నారాయణపేట రూరల్: తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాప్తి చేసేందుకు కాళోజీ ఎంతో కృషిచేశారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, డీఎస్ఓ భానుప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండలంలోని జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటకలో జన్మించిన కాళోజీ విద్యార్థి దశ నుంచే నిజాం నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్, అశోక్, ప్రకాష్, వెంకటయ్య, విశ్వనాథ్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను మరచిపోవద్దు

కోస్గి రూరల్: ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను మరచిపోవద్దని డీఈఓ గోవిందరాజులు అన్నారు. కాళోజీ నారాయణ జయంతి ని పురస్కరించుకొని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వినోజ్‌కుమార్, ఎంఈఓ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

మాగనూర్: కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావని ఎంఈఓ మురళీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి 100 మంది తెలుగు కవుల చిత్రపటాలు పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజన, కళావతి, వెంకటస్వామి, రామామహేశ్వరి, జమ్మన్న, సంధ్య, రాకేష్‌శర్మ, నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

భాష, అస్థిత్వం కోసం జీవితం అంకితం

దామరగిద్ద: భాష కోసం, అస్థిత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి కాళోజీ అని జీఎచ్‌ఎం నాగిరెడ్డి అన్నారు. మండలంలోని విఠలపూర్ తదితర అన్ని పాఠశాలల్లో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

నర్వ: తెలంగాణ మాతృభాష, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని మండలంలోని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు.

ప్రజాకవి కాళోజీ

నారాయణపేట: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్రగౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమములో బీసీ సంక్షేమ శాఖ అధికారి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు